క్లుప్తంగా

శ్రీరామనవమి వేడుకలకు ముహూర్తపు రాట



రామాలయం వద్ద రాటను వేస్తున్న భక్తులు

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో ఈనెల 16 నుంచి గూడెంకొత్తవీధి శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని గ్రామస్తులు నిర్ణయించారు. ఇందులో భాగంగా సోమవారం రామాలయం వద్ద ముందుగా ముహూర్తపు రాటను మహిళలు సంప్రదాయంగా పూజలు వేసి వేశారు.

సూరీడు భగభగలు



రాజవొమ్మంగిలో నిర్మానుష్యంగా మారిన రోడ్డు

రాజవొమ్మంగి: మండల వ్యాప్తంగా సోమవారం ఎండ ప్రజానీకాన్ని ఠారెత్తించాయి. ఎండలు కారణంగా ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ప్రచండ ఎండతో రోడ్లు నిర్మానుష్యంగా కనుపించాయి. అత్యవసర పనులపై ప్రయాణాలు చేసేవారికి అవస్థలు తప్పలేదు. ఎండతీవ్రత, ఉక్కపోతకు చిన్న పిల్లలు, వృద్ధులు అల్లాడారు.

అప్రమత్తంగా ఉండాలి

ఎండలు తీవ్రంగా ఉన్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు కోరారు. సచివాలయం–2లో ప్రజలు, వార్డు మెంబర్లతో జరిగిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. నిత్యం చల్లని నీటిని సేవించాలని సూచించారు. ప్రతి సచివాలయ పరిధిలో తాగునీరు ఏర్పాటు చేయాలని ఆయన సెక్రటరీలను ఆదేశించారు.

గ్రామాల్లో శ్రీరామనవమి ఉత్సవాలు



పూజలు చేస్తున్న భక్తులు

మాకవరపాలెం: శ్రీరామనవమి ఉత్సవాలను గ్రామాల్లో వైభవంగా ప్రారంభించారు. ఈ 17న శ్రీరామనవమి సందర్భంగా వివిధ గ్రామాల్లో రాముడి పెళ్లిరాట మహోత్సవాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం తామరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాముడి పెళ్లిరాట వేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రావికమతం: శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కల్యాణ మహోత్సవానికిగానూ కొత్తకోట శివకేశవ ఆలయంలో సోమవారం పెళ్లిరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు చెల్లింపునకు గడువు 24

రావికమతం: ఇంటర్ సప్లిమెంటరీ, బెటర్‌మెంట్ పరీక్ష ఫీజు ఈ నెల 18 నుంచి 24వ తేదీలోగా చెల్లించుకోవాలని కొత్తకోట కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.సత్యవతి సోమవారం తెలిపారు. వచ్చే నెలలో ఎన్నికలు ఉన్నందున గడువు పెరిగే అవకాశం లేదన్నారు. ఫెయిలైన వారు ఒక సబ్జెక్ట్ కానీ అంతకన్నా ఎక్కువ ఉంటే ఫస్టియర్ విద్యార్థులు రూ.550, అన్నీ పాసై బెటర్‌మెంట్‌కు వెళ్లేవారు రూ.550కు అదనంగా ఒక్కో సబ్జెక్టుకు రూ.160 చొప్పున చెల్లించాలన్నారు. రెండు సంవత్సరాల సబ్జెక్టులు ఉంటే రూ.1,100, వీటితోపాటు ప్రాక్టికల్స్ ఉంటే రూ.1,350 చెల్లించాలన్నారు.

ఘనంగా రామాలయం ప్రారంభం

రాంబిల్లి : వెంకటాపురంలో సోమవారం రామాలయం ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీతారాముడు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి విగ్రహాలను శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు), డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ (తేజ)తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు సీతారాములను దర్శించుకుని పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు.



కొనపురం- లిడ్డంగి రోడ్డు



రోడ్డు సౌకర్యం లేక బరజోల గ్రామానికి నడిచి వెళ్తున్న గిరిజనులు (నాడు)



బరజోల గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణ పనులు (నేడు)

ప్రగతి మార్గాలు

- మారుమూల గ్రామాలకు రహదారులు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్న ప్రభుత్వం
- జీఎస్‌జీ, డబ్ల్యూబీఎంలో 89 కిలో మీటర్లగాను, 38 కోట్లతో నిధులతో 59 గ్రామాలకు మేలు జరిగేలా నిర్మాణం
- శరవేగంగా రోడ్డు పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజనులు

అనంతగిరి: గతంలోని ఆ గ్రామాలకు చేరుకోవాలంటే కాలినడకే శరణ్యం.. మరికొన్ని గ్రామాలకు అయితే కనీసం నడిచేందుకు కూడా దారి లేని పరిస్థితి.. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి మచ్చుకైన జరగలేదు. దశాబ్దాల తరబడి గిరిజనులు సరైన రహదారులు లేక రవాణా కరువై చాలా ఇబ్బందులు పడుతున్నా అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం కనీసం స్పందించలేదు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే సరైన రహదారులు లేక అంబులెన్స్ రాని పరిస్థితి ఉండేవి...డోలీమోతతో కొండల, గుట్టలు, గెడ్డలు దాటి రోగులను సుదూర ప్రాంతాలకు మోసుకొని తరలించాల్సిన దుస్థితి ఉండేది. సకాలంలో చికిత్స అందక అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు.. గిరిజన ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక దశాబ్దాలుగా గిరిజనులు ఇబ్బందులు పడుతున్నా చంద్రబాబు ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు.

టీడీపీ ప్రభుత్వ పాలనలో మన్య ప్రాంతంలో ఒక్క అభివృద్ధి జరగక గిరిజనులు పడిన పాట్లు వర్ణనాతీతం...అదంతా గతం.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గిరిజన ప్రాంతాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మన్యంలో శివారు గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాల కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశారు. ప్రతి గ్రామానికి రహదారులను ప్రభుత్వం నిర్మిస్తోంది. నేడు శివారు ప్రాంతాలకు కూడా రోడ్డుతో పాటు అభివృద్ధి, రవాణా సదుపాయం అందుబాటులో రావడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

దశాబ్దాల కల నెరవేరిన వేళ

ఎత్తైన కొండల నడుమ బరజోల గ్రామం... రహదారి సౌకర్యం లేకపోవడం ఇబ్బందులు పడ్డా గిరిజనం.. కొండ దిగువప్రాంతం కావడంతో రోడ్డు వేసిన కొట్టుకునిపోతుంది...దీనిపై ప్రభుత్వ చొరవతో తీసుకుని రూ.1.20 కోట్లతో వెచ్చించి, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టింది. దీంతో బరజోల గ్రామ గిరిజనులు మేలు జరిగింది. 200 కుటుంబాలకు పైగా గిరిజనులు జీవిస్తున్నారు. ప్రభుత్వం చేసిన మేలు మరిచిపోలేమంటూ హర్షం వ్యక్తం చేశారు.

మండలం: అనంతగిరి

పంచాయతీలు: 24
గ్రామాలు: 418
సచివాలయాలు: 21
జనాభా : 50 వేలు

మండలంలోని మొదటి విడతలో: 30 గ్రామాల్లో 22 రోడ్లకు గాను రూ.19.40 కోట్లుతో పనులు–59 గ్రామాలకు మేలు

- ఎస్ఆర్ పురం- పెద్దూరు రోడ్డు -బంధవలస వరకు 2.4 కిలోమీటర్లు రూ.65 లక్షలు
- బంధవలస-రాయిపాడు వరకు 2.4 కిలో మీటర్లు రూ.65 లక్షలు
- రాయిపాడు-బొంగిజ వరకు 2.4 కిలో మీటర్లు రూ.65 లక్షలు
- బొంగిజ-చీడివలస వరకు 2.4 కిలోమీటర్లు రూ. 65 లక్షలు
- చీమిడివలస- బూరుగు వరకు 2.4 కిలో మీటర్లు రూ.65 లక్షలు
- బూరుగు -చినకోనెల 2.4 కిలో మీటర్లు రూ.65 ల క్షలు
- మకానపల్లి - సరియా 2.4 కిలో మీటర్లు రూ. 65 లక్షలు
- రేగం - తెనెపుట్టు వరకు 2.4 కిలో మీటర్లు రూ.65 లక్షలు
- తెనెపుట్టు-తలారీపాడు వరకు 4.5 కిలో మీటర్లు 1.25కోట్లు
- మేడపర్తి రోడ్డు నుంచి కొత్తవలస వరకు 1.5 కిలో మీటర్లు 40 లక్షలు
- నిమ్మ ఊట-కర్రీగుడ వరకు 3 కిలో మీటర్లు రూ.80 లక్షలు
- కర్రీగుడ నుంచి కడరేవ్ వరకు 0.8 కిలో మీటర్లు రూ.22లక్షలు
- జీలుగులపాడు- మెట్టపాలెం 4.2 కిలో మీటర్లు రూ.1.50 కోట్లు
- మెట్టపాలెం- మర్రీవలస వరకు 1.8 కిలో మీటర్లు రూ. 1.35 కోట్లు
- మర్రీవలస- గాదిల్లోవ 4 కిలో మీటర్లు రూ. 1.30 కోట్లు
- గాదిల్లోవ- చినరాభ వరకు 2.5 కిలో మీటర్లు రూ. 68 లక్షలు



ఎన్.ఆర్ పురం గ్రావెల్ రోడ్డు పనులు

- చినరాభ- పెదరాభ వరకు 1.5 కిలో మీటర్లు రూ.1.50 కోట్లు
- డబ్ల్యూబీఎం పెదరాభ - రొంపల్లి వరకు 5.8 కిలో మీటర్లు రూ.1.30 కోట్లు
- అనంతగిరి - పాతకోట వరకు 3.8 కిలో మీటర్లు రూ.1.20 కోట్లు
- పాతకోట-నందిగుమ్మి వరకు 4 కిలో మీటర్లు రూ.1.10 కోట్లు
- డబ్ల్యూబీఎం నందిగుమ్మి - మద్దిగరువు వరకు 1.4 కిలో మీటర్లు రూ.40 లక్షలు

రెండో విడతలో.. : 11 గ్రామాల్లో రహదారుల కోసం రూ.10.20 కోట్లతో పనులు, 13 గ్రామాలకు మేలు

- కోనపురం నుంచి సారగూడ మీదుగా బోందుగూడ వరకు 2.2 కిలో మీటర్లు రూ.60 లక్షలు
- సారగూడ నుంచి లిడ్డంగి 2.3 కిలో మీటర్లు రూ.62 లక్షలు
- శివలింగపురం మెయిన్‌రోడ్డు నుంచి చిట్టలగరువు మీదుగా తీగమాడ వరకు 2 కిలో మీటర్లు రూ.54 లక్షలు
- తీగలమాడ నుంచి పనసుమానువలస మీదుగా లక్ష్మీపురం వరకు 2.5 కిలో మీటర్లు 69 లక్షలు
- కోనపురం బీటి రోడ్డు నుంచి బొండ్యగూడ వరకు 2.5 కిలో మీటర్లు రూ.70 లక్షలు
- భీంపోల్ మెయిన్‌రోడ్డు నుంచి రాళ్లగెడ్డ వరకు 3 కిలో మీటర్లు 85 లక్షలు
- రాళ్లగెడ్డ నుంచి సరియాపల్లి వరకు 4 కిలో మీటర్లు రూ.1.8 కోట్లు
- డుంబ్రివలస బీటి రోడ్డు నుంచి గోమాంగిపాడు 3.5 కిలో మీటర్లు రూ.95 లక్షలు
- డుంబ్రివలస టాంకోట వరకు 3 కిలో మీటర్లు రూ.87 లక్షలు
- కొత్తపాలెం నుంచి ఆర్టీపురం 8 కిలో మీటర్లు రూ.2.5 కోట్లు
- రొంపల్లి నుంచి కరకవలస 2 కిలో మీటర్లు రూ.80 లక్షలు



ఊటగెడ్డ గ్రావెల్ రోడ్డు పనులు

మూడో విడత : 5 గ్రామాలకు రోడ్లు సదుపాయంలో భాగంగా 28 కిలో మీటర్లు 8.40 కోట్లతో పనులు: 16 గ్రామాలకు మేలు..

- బొడ్డపాడు - పుట్టపాడు వరకు 4 కిలో మీటర్లు రూ. 1.2 కోట్లు
- జెండగరువు - వంట్లమామిడి 4 కిలో మీటర్లు రూ.1.2 కోట్లు
- కుంభర్తి - చీడివలస నుంచి బొంగిజ వరకు 8 కిలో మీటర్లు రూ. 2.4 కోట్లు
- మెట్టవలస గ్రామం- ఒనుకొండ వరకు 4 కిలో మీటర్లు రూ.1.2 కోట్లు
- రాజుపాక గ్రామం డెక్కపురం మీదుగా దొనిమోరి వరకు 8 కిలోమీటర్లు రూ.2.40 కోట్లు మంజూరైంది.

జగనన్నకు రుణపడి ఉంటాం

మా గ్రామానికి దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేదు. ఎక్కడికి వెళ్లాలన్నా కాలినడకే శరణ్యం. అత్యవసర సమయాల్లో వైద్య సేవలు, ఇతరత్రా సేవలందక నానా అవస్థలు పడ్డాం. టీడీపీ ప్రభుత్వ హయాంలో రహదారి, రవాణా సౌకర్యం కోసం పాలకులకు పలుమార్లు వినతులు ఇచ్చినా పట్టించుకున్న దాఖలాలు లేదు. టీడీపీ పాలకు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి రహదారితో పాటు తాగునీటి, డ్రైనేజీ కాలువల పనులు జరిగాయి. రవాణా సదుపాయం కలిగింది. ఎన్నడూ ఊహించని అభివృద్ధి మా ప్రాంతంలో జరిగింది. సీఎం జగనన్నకు మేమంతా రుణపడి ఉంటాం.

గంగరాజు, నిమ్మవూట,

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



వర్తక సంఘాల నాయకులతో మాట్లాడుతున్న సీఐ రమేష్

పెదబయలు: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని జి. మాడుగుల సీఐ ఎస్. రమేష్ కోరారు. మండలంలోని వనభంగి పంచాయతీ జడిగుడ, ఎగువపేదాపల్లి, గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఎస్ఐ పి.మనోజ్ కుమార్ ఉన్నారు.

దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు

ఇటీవల జరుగుతున్న నేరాలు, చోరీల దృష్ట్యా ప్రతీ వ్యాపార దుకాణాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని స్థానిక వర్తకులను జి.మాడుగుల సీఐ రమేష్ కోరారు. సోమవారం పెదబయలు పోలీసు స్టేషన్‌లో వర్తక సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. కూడలి ప్రదేశాల్లో ఇతర చోట్ల పోలీసు శాఖ ఆధ్వర్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నేరాల నియంత్రణకు సహకారం అందించాలని కోరారు. వర్తక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



వారపు సంతలో ప్రచారం చేస్తున్న సిబ్బంది

పెదబయలు: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతీ ఒక్కరికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని పాడేరు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.పి.నాయుడు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని వారపు సంతలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. గృహాలు, వంట గదుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వేసవిలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. అగ్నిప్రమాదాలు జరిగిన వెంటనే ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేయాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది లక్ష్మణస్వామి, పెంటయ్యనాయుడు, బాలకృష్ణ, చంద్రశేఖర్, వెంకటేష్, శివాజీ రాజు, పరమేశ్వరరావు, హేమంత్, రవిరాజ్, కొండలరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం



ఎగువశోభ పంచాయతీలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ నీలవేణి తదితరులు



గన్నెలలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీకుమార్

అరకులోయ రూరల్: మండలంలోని గన్నెల పంచాయతీ తడక, పొల్లంగుడ, అమలగుడ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీకుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే అందరి లక్ష్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలన్నారు. సర్పంచ్ బొజ్జ, నాయకులు బాలరాజు, తిరుపతి, అప్పలస్వామి, హరి, నర్సింగ్, రఘు, పూర్ణ, పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని ఎగువశోభ పంచాయతీ రాజుపాక, బెడ్డగుడ, లక్ష్మీపురం, మర్థిగుడ, గ్రామాల్లో ఎంపీపీ శెట్టి నీలవేణి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మా తనుజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంలను ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. గ్రామాల్లో జగనన్న పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఎగువశోభ, కోనాపురం సర్పంచ్‌లు కొర్రా సింహాద్రి, గుబాయ్ డొంబు, కన్వీనర్ రాజ్‌కుమార్, నాయకులు కృష్ణమూర్తి, నాయకులు అప్పారావు, చిన్నయ్య, సుమిత్రి పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని బుంగాపుట్టు పంచాయతీలో సర్పంచ్ జర్రెల నోబిన ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పేదవాడి గడపకు సంక్షేమాన్ని చేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతోందని, మళ్లీ జగనన్ను ముఖ్యమంత్రిని చేద్దామన్నారు.రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం అత్యధిక మెజారిటీతో వైఎస్సార్‌సీపీ గెలిపిద్దాన్నారు.నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని పెదలువ్వాసింగి పంచాయతీ చిట్టంపుట్టు, సరియలబంద గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఎంపీటీసీ సభ్యుడు గబ్బాడి సన్యాసిదొర ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వైస్ సర్పంచ్ గబ్బాడి గణపతి, మాజీ సర్పంచ్ గబ్బాడి పండుదొర, నాయకులు సూర్యప్రకాష్‌నాయుడు, చిట్టినాయుడు, గృహసారధుల వెంకటేష్, చిట్టిమ్మ పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: రింతాడ పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్ లక్ష్మీ, ఎంపీటీసీలు ప్రకాష్, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలోని కిటుముల, కొత్తపాలెం, బెన్నవరం, అన్నవరం పంచాయతీ పరిధిలోని సికాయబంధ, భీమునిచట్రు, ములసలబంద, తోటమామిడి, రాచపనుకు, పలద, జున్నులా, తీగలమెట్ట, పెద్దపాకలు, కిన్నెర్ల, వట్టిబుసులు, రేగుబయలు, జిలుగుమెట్ట, అన్నవరం తదితర గ్రామాల్లో ఎంపీపీ కొరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య వేర్వేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ముఖ్యమంత్రి జగనన్న అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పరితపించే ఏకైక నాయకుడు అని అన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపిద్దామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీలు శారద, వెంగళరావు, సర్పంచ్ దురియా పుష్పలత, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణ, నాయకులు గంగన్న పడాల్, బెన్నిబాబు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని రత్నంపేటలో మండల పార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దామని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లను వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజులను గెలిపించాలని కోరారు. గుమ్మనివానిపాలెంలో బూత్ కమిటీ ఇన్‌చార్జి పొట్టిక పోతురాజు పర్యటించారు. ఉపాధి కూలీలతో మాట్లాడారు. పేదల అభ్యున్నతి జగనన్న పాలనలో జరిగిందని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజులను గెలిపించాలని అభ్యర్థించారు.

వీఆర్ పురం: రామవరం గ్రామంలో పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారాలను విస్తృతం చేయాలని, వెళ్లి జగనన్న ప్రభుత్వం ఈ ఐదేళ్లలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రతీ ఇంటికీ వెళ్లి వివరించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, ఎంపీ అభ్యర్థి తనూజారాణిల విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. సత్యనారాయణ, మురళి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



రింతాడలో ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, తదితరులు



సరియలబందలో గ్రామస్తులతో పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సన్యాసిదొర



తోటమామిడి గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ అనూషదేవి



రత్నంపేటలో గ్రామస్తులతో మండల పార్టీ అధ్యక్షుడు బాబులు

గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారీ



జి.మాడుగులలో స్ప్రేయింగ్ పనులు పర్యవేక్షిస్తున్న డాక్టర్లు శశికాంత్, రవిచంద్రశేఖర్

జి.మాడుగుల: మండలంలో తొమ్మిది సచివాలయాల పరిధిలో గల 57 గ్రామాల్లో దోమలు నివారణకు స్ప్రేయింగ్ పనులు చేయటానికి జిల్లా ఉన్నత వైద్యాధికారులు నిర్ణయించినట్టు పీహెచ్‌సీ వైద్యాధికార్లు డాక్టర్ శశికాంత్, డాక్టర్ రవిచంద్రశేఖర్ తెలిపారు. స్థానిక ప్రాథమికల ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్ప్రేయింగ్ పనులను వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మలేరియా పాజిటివ్ కేసులు ఎక్కువగా వచ్చిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి స్ప్రేయింగ్ పనులు చేపడుతున్నారని వారు చెప్పారు. దోమల నివారణ మందును ఇంటి బయట, లోపల స్ప్రేయింగ్ చేయించుకోవాలి వారు సూచించారు. ఎంపీహెచ్‌ఈవో నడికట్ల ప్రకాష్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో ఓకుర్తిలో ఇంటింటికి సోమవారం దోమల నివారణ మందు ద్రావణం పిచికారీ జరిగింది. జడ్డంగి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నాగార్జున పర్యవేక్షించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం సరఫరా చేసిన దోమతెరలు ఉపయోగించి, దోమకాటు బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. దోమల నివారణకు మీ ఇళ్లకు వచ్చే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఐఆర్ఎస్ ఏసీఎం అనే మందు ద్రావణం పిచికారీ చేస్తున్నామన్నారు. డాక్టర్ యామిని ప్రియ, సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్, ఎంపీహెచ్‌ఈఓ లక్ష్మణరావు, ఎంటీఎస్ సోమరాజు, హెచ్‌వీ చిన్నయమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి, ఏఎన్ఎం లీలావతి, ఆశ మల్లేశ్వరి, స్ప్రేయింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



దోమతెరల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నాగార్జున

ఎటపాక: మండలంలోని నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం దోమల మందు పిచికారీ ప్రారంభించారు. వీరాయిగూడెం గ్రామంలో ప్రతీ ఇంటిలో దోమల మందు స్ప్రే చేయించారు.ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. మురుగు నీటినిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరాల బారిన పడిన వారు వెంటనే ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకోవాలని వివరించారు. పీహెచ్‌సీ సిబ్బంది శ్రీనివాస్, రాజేష్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

21న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

మునగపాక : మండలంలోని పాటిపల్లి మోడల్ స్కూల్లో ఈ నెల 21న 6వ తరగతిలో ప్రవేశాలకు పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ పీఎస్ శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షకు సంబంధిత విద్యార్థులు సకాలంలో హాజరు కావాలన్నారు. అలాగే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.